# గంధమో సిరిగంధమో!!

భార్యాభర్తల వాదన ఎంత హృద్యంగా ఉందో చూడండి
ఈ జక్కులవారి పాటలో.

గంధమో సిరిగంధమో
    గెడ తీయో ఓ భామా
గెడ తీయో ఓ భామా
    గంధమో సిరిగంధమో!!

గెడకాడ గంధపు చెక్కలుండాయిరా
    గంధమో సిరిగంధమో
నట్టింట పండేను గెడ తీయో ఓ భామా
    గంధమో సిరిగంధమో!!

నట్టింట నాగేంద్ర పడిగలుండాయిరా
    గంధమో సిరిగంధమో
తలకాడ పండేను గెడ తీయో ఓ భామా
    గంధమో సిరిగంధమో!!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

తల కాడ తల్లి సాకిన కుర్రులుండాయిరా
గంధమో సిరిగంధమో
సేతల్లో పండేను గెడ తీయో ఓ భామా
గంధమో సిరిగంధమో!!

సేతల్లో సెట్టి గారి గాజులుండాయిరా
గంధమో సిరిగంధమో
కాల కాడ పండేను గెడ తీయో ఓ భామా
గంధమో సిరిగంధమో!!

కాలల్లో కంచోరి మెట్టెలుండాయిరా
గంధమో సిరిగంధమో
పోసీయె ఓ భామా పోసీయె ఓ భామా
గంధమో సిరిగంధమో!!



PDF created with pdfFactory trial version www.pdffactory.com